ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ(ఏపీ సిఆర్డీఏ)

కమిషనర్ వారి కార్యాలయము, లెనిన్ సెంటర్, విజయవాడ-520002.

పత్రికా ప్రకటన

తేదీ: 14.05.2025

ఎల్ అండ్ టీ, షాపూర్జీ & పల్లోంజీ సంస్థలకు ఎల్ఓఏ(LOA)లను అందజేసిన సిఆర్డిఏ కమిషనర్

ప్రజారాజధాని అమరావతి నిర్మాణంలో భాగంగా కీలకమైన భవన నిర్మాణ సముదాయాలకు సంబంధించిన లెటర్ ఆఫ్ అవార్డు(LOA)లను కమిషనర్ కె.కన్నబాబు ఐఏఎస్ గారు అందజేశారు. విజయవాడలోని సిఆర్డిఏ ప్రధాన కార్యాలయంలో అమరావతిలోని నాన్ గెజిటెడ్ అధికారుల(NGO) హౌసింగ్ క్వార్టర్స్ భవన నిర్మాణ పనులకు ఎల్ అండ్ టీ సంస్థ ప్రతినిధులకు, అలాగే గెజిటెడ్ అధికారుల టైప్- 1,టైప్- 2 & గ్రూప్- డి అధికారుల రెసిడెన్షియల్ క్వార్టర్స్ నిర్మాణ పనులకు షాపూర్జీ & పల్లోంజీ సంస్థ ప్రతినిధులకు లెటర్ ఆఫ్ అవార్డు(ఎల్ఓఏ)ను కమిషనర్ అందజేశారు.

ఎల్ఓఏ అందుకున్న సదరు సంస్థ వారు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు అనుసరిస్తూ నిర్మాణ కార్యకలాపాలు చేపట్టాలని, అదే విధంగా నిర్మాణ కార్యకలాపాల వద్ద కార్మికుల భద్రతకు సమగ్రంగా చర్యలు తీసుకోవాలని కమిషనర్ గారు సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ గారితో పాటు ఈఎన్సి ఆర్.గోపాలకృష్ణ రెడ్డి, సిఆర్డిఏ అధికారులు పాల్గొన్నారు.

కమిషనర్ కార్యాలయం,

ఏపీ సిఆర్డిఏ.